**స్మృతిదినోత్సవమున ఏదొక విశేషతను స్వయంలో ధారణ చేసి బలహీనతలను తొలగించుకోవాలి. భారతదేశంలోకి భారతదేశపు తండ్రి గుప్త వేషంలో వచ్చేశారు అనే మాటను నలువైపుల స్పష్టంగా వ్యాపింపచేయాలి... 18-1-15**

చైతన్య దీపాలందరికీ శుభాకాంక్షలు శుభాకాంక్షలు శుభాకాంక్షలు. ప్రతీ ఒక్క దీపం తమ తమ కాంతితో విశ్వాన్ని మెరిపిస్తున్నాయి. ఒకొక్క చైతన్య దీపం ఎంతో కాంతితో వెలుగుతూ ఉన్నాయి. అది చూసి, ఒకొక్క చైతన్య దీపాన్ని చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. ఓహో దీపాలూ! ఓహో!! నిజమైన దీపావళి చూడాలనుకుంటే ఈ చైతన్య దీపాల మధ్య చూడవచ్చు. ఒకొక్క దీపాన్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. ఓహో ప్రతీ ఒక్క దీపం! ఓహో!! ఎందుకంటే దీపం అయిన మీరు ఒకొక్కరు బాబాకి అతి గారాభమైనవారు. ఇంత పెద్ద ప్రపంచం నుండి దీపాలైన మీ గారాభ పిల్లలను చూసి బాబా సంతోషిస్తున్నారు. అంతేకాదు మనస్సుతో పాట పాడుతున్నారు. ప్రతీ ఒక్క దీపం పరమాత్మకు ప్రియమైనవారు మరియు హృదయంలో నిండి ఉన్నవారు. నిజమైన దీపావళిని ఎదురుగా చూస్తున్నారు బాబా ఒకొక్క దీపం గురించి ఓహో ఓహో అనే పాటను మనస్సులో పాడుకుంటున్నారు. ఒకొక్క దీపానికి ఒకొక్క విశేషతను బాబా చూస్తున్నారు మరియు మీరు కూడా చూస్తున్నారు. దీపాలైన మీ వలన విశ్వం ప్రకాశిస్తుంది. ప్రతీ ఒక్క దీపం తన వెలుగుతో ప్రపంచాన్ని వెలుగుమయం చేస్తున్నాయి. ఫలితం చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు, ప్రతీ ఒక్క దీపం తన కాంతితో నలువైపుల మెరిపించే కార్యాన్ని చాలా మంచిగా మనస్సుతో చేస్తున్నారు. ఇప్పుడు ఈ దివ్య ప్రకాశాన్ని చూసి ఈ అలౌకిక కాంతి ఎక్కడ నుండి వచ్చింది అని ప్రజలు కూడా అనుకుంటున్నారు. అందరి దృష్టి మీ వైపుకి వెళ్తుంది. ఈరోజు స్మృతిదినోత్సవమున స్మృతి దీపాలైన మిమ్మల్ని చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. ఒకొక్క దీపం ఎంత మెరుపుని చూపిస్తుందో! దాని ద్వారా విశ్వ పరివర్తన అవుతుంది. అందకారం నుండి వెలుగులోకి వస్తున్నారు. ఎక్కడ నుండి ఈ వెలుగు వస్తుంది అని ఆత్మలందరికీ సంకల్పం వస్తుంది. నెమ్మదినెమ్మదిగా దీపాలైన మీ వెలుగుని చూసి మిమ్మల్ని చూసి చాలా సంతోషిస్తారు. ఈ వెలుగు నలువైపుల వ్యాపించవలసిందే. మంచిది.

పార్టీలతో మాట్లాడిన మహావాక్యాలలో ముఖ్య మహావాక్యాలు - ఢిల్లీ, ఆగ్రా వారితో - సత్యయుగి మా రాజ్యాధికారులు గుప్త వేషంలో వచ్చారు అని మూలమూలలా ఈ ధ్వని వ్యాపించాలి. బ్రహ్మాకుమారీలు ఏదైతే చెప్తున్నారో అది మంచిగా చెప్తున్నారు అని ఇప్పటి వరకు చేసిన సేవ ద్వారా వచ్చిన పరివర్తన ఇది. కానీ వీరు సత్యం చెప్తున్నారు అనే మాట రావాలి ఇప్పుడు. ఆ రోజు కూడా రానే వస్తుంది. కానీ ఇప్పుడు ఈ మాటలో శక్తి నిండాలి. అందరి దృష్టి మారుతుంది కానీ ఎవరు చేస్తున్నారు అనేది ఇప్పుడింకా పూర్తిగా ప్రత్యక్షమవ్వలేదు. ఏదో జరగనున్నది అని ధార్మిక జనం అనుకుంటున్నారు కానీ పరమాత్మ ద్వారా కొత్త ఢిల్లీని తయారుచేసేవారు వచ్చారు అనే మాట ప్రసిద్ధమవ్వాలి. ఇప్పుడు ఇది వారికి స్పష్టంగా తెలియాలి. మీరు సేవ చేస్తున్నారు, మంచిగా చేస్తున్నారు సేవ. ఒకప్పుడు వినేవారు కాదు, అలాంటి వారు కూడా ఇప్పుడు వింటున్నారు అంటే సేవ జరుగుతుంది. పిల్లలు చేసే సేవ గురించి బాబా సంతోషిస్తున్నారు. చేస్తున్నారు కానీ ఈ మాట రావటం లేదు. నలువైపుల నుండి రావటం లేదు. ధ్వని వ్యాపిస్తుంది కానీ ఎంత వేగంగా


Created by Universal Document Converter

వ్యాపించాలంటే విశ్వానికి తండ్రి వచ్చేశారు, విశ్వపిత యొక్క పిల్లలు గుప్తవేషంలో తమ కార్యాన్ని చేస్తున్నారు అని అందరి నోటి నుండి రావాలి. ఇప్పుడు కొంచెం కొంచెంగా ధ్వని వ్యాపిస్తుంది కానీ ఇప్పుడు మరింత వేగంగా వ్యాపించాలి. మొదలయ్యింది కానీ మూలమూలలా నలుమూలలా ధ్వనిని వ్యాపించేవారు స్పష్టంగా చెప్పాలి పరివర్తన అవ్వవలసిందే, అవుతుంది.

డబల్ విదేశీయులతో - ప్రతీ ఒక్కరి స్థానంలో ఎవైతే ముఖ్య పట్టణాలు ఉన్నాయో అక్కడ బ్రహ్మాకుమారీలు ఏమి కోరుకుంటున్నారో ప్రసిద్ధమయ్యింది. బ్రహ్మాకుమారీలు కోరుకునేదాంట్లో సహాయకారులుగా కూడా అవుతున్నారు ప్రజలు. నెమ్మదినెమ్మదిగా ప్రసిద్ధమవుతున్నారు మరియు అవుతారు కూడా. అందువలన ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్ళండి. మీరు ఒకొక్కరు నిమిత్తులు, పెద్దవారు కూడా చేస్తున్నారు మేము కూడా చేస్తున్నాము అంటున్నారు. చేస్తున్నారు దానికి శుభాకాంక్షలు. కానీ ఇప్పుడు ధ్వని కొంచెం ప్రసిద్ధమవ్వాలి. భారతదేశంలో భారతదేశపు తండ్రి గుప్తవేషంలో వచ్చేశారు ఈ మాట కొంచెం స్పష్టంగా చెప్పండి. దు:ఖం పెరిగిపోతూ ఉంది. అందరూ విసిగిపోయి ఉన్నారు కానీ అక్కడక్కడ అల్పకాలిక సుఖాలు వారిని మరలా నిద్రింపచేస్తున్నాయి. ఎటువైపు ఎక్కడెక్కడ సేవ చేయాలో పరిశీలించండి. ప్రతీ ఒక్క సెంటరు మీ మీ స్థానాలను పరిశీలించండి. ఎక్కడెక్కడ సేవ చేయాలో అక్కడ ధ్వనిని వ్యాపింపచేయండి. అక్కడక్కడ మంచిగా చేస్తున్నారు కానీ యావత్ భారతదేశాన్ని మేల్కొల్పాలి. కనుక పరిశీలించండి మరియు సేవకి అవకాశం తీస్కోండి. స్వయం పరివర్తన అవ్వాలి మరియు విశ్వాన్ని కూడా పరివర్తన చేసే కార్యంలో నిమగ్నమవ్వాలి.

ఈరోజు ఈ స్మృతిదినోత్సవమున ప్రతీ ఒక్క బిడ్డకి ఈనాటి స్మృతితో పాటు సమర్థత కూడా కావాలి. ఈ స్మృతిదినోత్సవమున పిల్లలందరు స్వయంలో ఏదొక విశేషతను ధారణ చేయాలనే ధ్యాస పెట్టాలి. విశేషమైన రోజున విశేషతను ధారణ చేయాలి. మీలో ఏదైతే బలహీనత ఉంది అని భావిస్తున్నారో ఆ బలహీనతను ఈరోజు సమాప్తి చేసుకుని; ఉత్సాహ ఉల్లాసాలను ధారణ చేసే ఏదొక సంకల్పం చేయాలి. నిద్రపోయే ముందు ఆ సంకల్పాన్ని గుర్తు చేసుకోవాలి మరియు అమృతవేళ దానిని మరలా గుర్తు చేసుకుని సదాకాలికంగా ధ్యాస పెట్టి బాబా సమానంగా తయారవ్వవలసిందే. అందరూ చాలా చాలా ప్రియస్మృతులను స్వీకరించండి. ఎందుకంటే అందరు చాలా ఉత్సాహ ఉల్లాసాలతో వచ్చారు మరియు అందరు కలిసి జనవరి 18 రోజుని జరుపుకుంటున్నారు. జనవరి 18 యొక్క విశేషత ఏమిటో ఆ విశేషతను స్వయంలో ధారణ చేసి ముందుకి వెళ్తూ ఉండండి. వెళ్ళాల్సిందే ఇది పక్కాగా నిశ్చయం పెట్టుకోండి ఏదైతే బలహీనత ఉందో దానిని ఈరోజు రాత్రి లోపు ఆలోచించుకుని దాని గురించి సంకల్పం తీసుకుని నిద్రపోండి. మంచిది.

**ఎలాగైతే తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ అమరమైనది మరియు అలౌకికమైనది, మీకు తండ్రి యొక్క గుర్తింపుతో పాటు ప్రాప్తులు కూడా లభించాయి, అలాగే సేవలో ముందుకి వెళ్తూ**

**అందరికీ ఉత్సాహ ఉల్లాసాలను ఇప్పించండి, ఇప్పుడు ఎవరి నుండి నింద రాకూడదు ....**

Created by Universal Document Converter

**16-2-15**

ఓంశాంతి! పిల్లలందరికీ అనగా ఎదురుగా కూర్చున్నా కానీ, ఏ స్థానంలో ఉన్నా కానీ నలువైపుల ఉన్న పిల్లలందరికీ ఈనాటి శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఈ శుభాకాంక్షల రోజు అతి ప్రియమైనది. డ్రామానుసారం పిల్లలైన మీ యొక్క విశేష ప్రేమకి గుర్తుగా ఈరోజు తండ్రి మరియు పిల్లల యొక్క సాకార మిలనం జరుగుతుంది. అందువలన ముందుగా ఎదురుగా కూర్చున్న వారికి మిలనం యొక్క శుభాకాంక్షలు,
శుభాకాంక్షలు. ఈరోజు విశేషంగా స్థాపనా కార్యం యొక్క విశేషమైన రోజు. పిల్లలు, తండ్రిని తెలుసుకున్నారు, తండ్రి, పిల్లలను తెలుసుకున్నారు. బాబా అంటున్నారు నా పిల్లలు అని, పిల్లలు అంటున్నారు నా బాబా అని. ముందు లేదా వెనుక కూర్చున్న ఒకొక్క బిడ్డకి బాప్‌దాదా ఈరోజు సమ్ముఖంగా కలుసుకుంటున్నందుకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈనాటి మిలనం యొక్క భాగ్యం ప్రతీ ఒక్కరి ముఖంలో సంతోషం రూపంలో కనిపిస్తుంది.సమ్ముఖంగా కలుసుకునే భాగ్యాన్ని చూసి బాప్‌దాదా కూడా హర్షిస్తున్నారు. ప్రతీ బిడ్డ యొక్క మస్తకంలో నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా అనే అల మిలనం చేసుకునేవారి ముఖంలో కనిపిస్తుంది. బాబా కూడా ముందు వెనుక ఉన్న ప్రతీ ఒక్క బిడ్డని చూసి ఎంతో హర్షిస్తున్నారు. అది బాబాకి తెలుసు మరియు మీకు తెలుసు. బాబా యొక్క హృదయం నుండి ప్రతీ బిడ్డ గురించి ఓహో! ఓహో!! అని వస్తుంది. సమ్ముఖంగా మిలనం జరుగుతుంది.

బాప్‌దాదా ముందు మరియు వెనుక మూలలో కూర్చున్న పిల్లలను చూసి ఓహో పిల్లలూ! ఓహో! అనే పాట పాడుతున్నారు. ప్రతీ బిడ్డ ఎంత మధుర స్మృతిలో కూర్చున్నారో బాప్‌దాదా చూస్తున్నారు. మూలమూలల్లో
ఉన్నవారు, ముందు ఉన్నవారు, వెనుక ఉన్నవారు ఒకొక్క బిడ్డని చూసి ఎంతో హర్షిస్తున్నారు మరియు ఒకొక్కరినీ చూసి ఓహో పిల్లలూ ఓహో అనే పాట పాడుతున్నారు. ఎందుకంటే బాబాకి తెలుసు ఇలాంటి మిలనం కూడా సదా ఉండదు. కానీ ఈనాటి ఈ తోడు యొక్క అనుభవం ఒకొక్క బిడ్డ యొక్క స్నేహం చూసి అందరి హృదయం
ఉప్పొంగుతుంది. అప్పుడప్పుడు జరిగే ఈ సాకార మిలనం బాబా మనస్సుని కూడా ఆకర్షిస్తూ ఉంటుంది. బాబా కూడా ఓహో పిల్లలూ ఓహో అనే పాట పాడుతున్నారు, పిల్లలు కూడా ఓహో బాబా ఓహో అనే పాట పాడుతున్నారు. ఈ సంగమయుగం యొక్క డ్రామాలో ఈ పాత్ర ఉంది – పిల్లలు తండ్రిని చూస్తున్నారు, తెలుసుకుంటున్నారు మరియు తండ్రి పిల్లలను చూస్తున్నారు, సంతోషిస్తున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సు నుండి ఇదే మాట – నా బాబా, ప్రియమైన బాబా; మరియు బాబా నోటి నుండి కూడా ఇదే మాట – ఓహో పిల్లలూ ఓహో. ప్రతీ బిడ్డ సమ్ముఖంగా కలుసుకునే జన్మసిద్ధ అధికారాన్ని పొందుతున్నారు. ఒకొక్కరి ముఖం చూసి బాప్‌దాదా చాలా చాలా చాలా సంతోషం అవుతున్నారు.

బాబా కూడా ఒకొక్క బిడ్డని చూసి ఏమి అనుభవం చేసుకుంటున్నారు? ఒకొక్క పిల్లవాడికి ఎంత మనస్పూర్వక ప్రేమ ఉందో అని. ఒకవేళ బాప్‌దాదా ఒకొక్క బిడ్డ యొక్క ప్రేమని వర్ణన చేస్తే కొన్ని పుస్తకాలు వ్రాయవచ్చు. కానీ ఇది మనస్సుకి తెలుసు, మీకు మరియు బాబాకి తెలుసు.

Created by Universal Document Converter

ఇప్పుడు పిల్లలు బాబాని కలుసుకుంటుండగా ముఖం ఎంతో అమాయకంగా యధాశక్తి అనుసారంగా ఉంది. తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ అమరమైనది మరియు అలౌకికమైనది. బాబా సంతోషిస్తున్నారు - ఒకొక్క బిడ్డ ఓహో ఓహో అని మనస్సుతో అంటున్నారు. బాబాకి కూడా సంతోషం అనిపిస్తుంది కొద్ది సమయం యొక్క ఈ సన్ముఖ మిలనం ఎంత ప్రియమనిపిస్తుందో! ప్రతీ ఒక్కరి మనస్సులో ఇవే ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి - ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతీ బిడ్డ తండ్రిని గుర్తించి స్వయాన్ని ఎంతగానో ముందుకి తీసుకువెళ్తున్నారు. బాప్‌దాదా ఈరోజు ప్రతీ బిడ్డ యొక్క మనస్పూర్వక ప్రేమని చూస్తున్నారు మరియు దాని కొరకు చాలా చాలా హృదయపూర్వక ఆశీస్సులు, హృదయపూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో డ్రామా ఓహో. ఈ మిలనం కూడా తక్కువైనది కాదు. బాప్‌దాదా అయితే మనస్సులోనే పిల్లలతో కలయిక జరుపుకుంటూ ఉంటారు. పిల్లలు లేకుండా ఉండలేరు. ఈ కలయిక గురించి అనేక కథలు ఉన్నాయి కానీ ఇప్పుడైతే పిల్లలను ఎదురుగా చూసి చాలా సంతోషిస్తున్నారు. బాప్‌దాదా కూడా మనస్సులో పిల్లల యొక్క ప్రేమలో పాట పాడుతున్నారు ఓహో పిల్లలు ఓహో అని.

ఈరోజు మిలనం అంతా కలుసుకోవటమే. ఈవిధమైన మిలనాన్ని చూసి ఒకొక్క పిల్లవాడు ఎంత ఆనందిస్తున్నారో బాప్‌దాదా చూస్తున్నారు. మొదట బాప్‌దాదా ఆ తర్వాత పిల్లలు. బాప్‌దాదా ఒక్క పిల్లవాడిని కూడా చూడకుండా ఉండలేరు. వెనుక కూర్చుని ఉన్నా కానీ సాకారంగా పిల్లలను చూసి బాప్‌దాదా కూడా సంతోషం మరియు పిల్లలు కూడా సంతోషం. అయితే ఇక ముందు ఏమి అద్భుతం చూపిస్తారు? మిలన మేళా జరుపుకున్నారు ఇక ముందు ఏమి అద్భుతం చూపిస్తారు? ప్రతీ ఒక్క, ఎక్కువమంది మనస్సులో ఈ గ్రహింపు రావాలి - మా బాబా తన పిల్లలను కలుసుకోకుండా ఉండలేరు అని. బాప్‌దాదా చూశారు, డ్రామాలో పాత్రని చూసి పిల్లలు అనుకుంటున్నారు - ఆరోజులు ఏమిటి? ఈరోజులు ఏమిటి? అని. కానీ తెలివైనవారు అయ్యి మంచిగా సేవాపాత్రని అభినయిస్తున్నారు. సేవాపాత్రని నిలుపుకునే పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు ఎందుకంటే ఆఖరుకి విశ్వంలో - మా తండ్రి వచ్చేశారు అని అందరు గ్రహిస్తారు. కానీ సాకారంలో కూడా విశ్వమంతటిలో కొద్దిమంది పిల్లలకే తండ్రిని గ్రహించే అధికారం మరియు ప్రాప్తి లభించాయి. ఆ భాగ్యం కారణంగానే పిల్లలకి తండ్రితో మిలనం జరుగుతుంది. డ్రామాలో ఈ పాత్ర కూడా మనస్సుకి సుఖాన్నిస్తుంది. తండ్రి కూడా సంతోషం పిల్లలు కూడా సంతోషం. డ్రామానుసారం సాకారంగా కలుసుకుంటున్న పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తున్నారు. డ్రామాలో ఈ మిలనం కూడా చాలా చాలా మంచిగా నిర్ణయించబడి ఉంది. మీరు కూడా సంతోషపడుతున్నారు కదా! తిరిగి మరలా తండ్రిని కలుసుకునే పాత్రని చూసి పిల్లలు కూడా సంతోషం మరియు బాబా కూడా సంతోషం. కానీ ఇప్పటి మిలనం మరియు అప్పటి మిలనంలో ఎంత తేడా! అయినా కానీ డ్రామాలో పాత్రగా భావించి ప్రతీ ఒక్కరు ఈ పాత్ర నుండి తమ శక్తిని, ప్రేమని మరియు ఉల్లాసాన్ని తీసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా పిల్లలని కలుసుకుని ఎంత సంతోషం అవుతున్నారో అది పిల్లలకి కూడా తెలుసు బాబాకి కూడా తెలుసు. అయితే ఈ అవకాశాన్ని కూడా డ్రామా మంచిగా తయారుచేసింది. బాప్‌దాదా ఒకొక్కరినీ చూసి ఎంత సంతోషిస్తున్నారో మరియు మనస్సులో ఎన్ని శుభాకాంక్షలను ఇస్తున్నారో!

ఇదే పాట పాడుతున్నారు ఓహో పిల్లలు ఓహో. అందరు సంతోషంగా మరియు అడుగు

Created by Universal Document Converter

ముందుకి వేయటానికి నిమిత్తమై ఉన్నారు కదా! తేడా ఉంది కానీ మిలనం అయితే జరుగుతూ ఉంది కదా! బాప్‌దాదా కూడా పిల్లలని చూసి ఎంతో సంతోషపడుతున్నారు, చాలా సంతోషపడుతున్నారు. ఒకొక్కరినీ చూస్తూ ఏమి చేయాలనుకుంటున్నారో అది బాప్‌దాదా మనస్సుకే తెలుసు. పిల్లలు నెంబరువారీగా ఉన్నా కానీ తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక జరుగుతుంది కదా అని బాప్‌దాదా సంతోషిస్తున్నారు. బాబా చూశారు, పిల్లలు స్మృతిలో అయితే ఉంటున్నారు కానీ మాయతో కూడా ఎదుర్కొంటున్నారు. బాప్‌దాదా సూక్ష్మంలో ఒకొక్కరికీ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఓహో పిల్లలు ఓహో. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక అమరమైనది మరియు అమరంగా ఉంటుంది.

అందరు శారీరకంగా మరియు ఆత్మ రూపంలో సంతోషంగా ఉన్నారు కదా? చేతులూపండి. అందరి చేతులు బాప్‌దాదా చూస్తున్నారు. చాలా మంచిది. శుభాకాంక్షలు. బాప్‌దాదా చూశారు, మనస్సు యొక్క ప్రేమ, సత్యమైన ప్రేమ ఎప్పుడూ తొలగిపోదు. బాబా కూడా ఓహో పిల్లలు ఓహో అనే పాట పాడుకుంటూ ఉన్నారు. పిల్లలందరు స్మృతిలో ఉండటానికి చేసే ప్రయత్నాన్ని చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు. దీనికోసం శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. బాబా కూడా పిల్లలైన మిమ్మల్ని స్మృతి చేస్తారు. పిల్లలని మర్చిపోరు. ఒకొక్క బిడ్డ బాప్‌దాదా యొక్క హృదయంలో ఉన్నారు. నెంబరువారీగా ఉన్నారు కానీ స్మృతిలో ఉంటున్నారు. ఈరోజు బాప్‌దాదా ఈరోజుని గొప్పదిగా భావిస్తున్నారు తండ్రి మరియు పిల్లలు సమ్ముఖంగా కలుసుకుంటున్నారు కనుక. ఇప్పుడు ఇక ముందు సందేశాన్ని వ్యాపించే కొత్త కొత్త కార్యక్రమాలు తయారుచేయండి. వాటి ద్వారా ప్రపంచంలోని వారు నిద్రపోకూడదు, మెలకువగా ఉండాలి. మేల్కొల్పుతూ ఉండండి, ముందుకి వెళ్తూ ఉండండి. బాప్‌దాదా పిల్లలైన మీ భాగ్యం ముందు వాళ్ళని చూసి పాపం వీరు అనుకుంటున్నారు. కానీ ఇప్పుడు ఎటువంటి సమయం రానున్నదంటే ఈరోజులని గుర్తు చేసుకుంటారు అందువలన మీరు మీ పని చేస్తూ ఉండండి. పాపం వారు నిస్సహాయులు. మీరయితే భాగ్యవంతులు. మీకు భాగ్యం లభించింది. దానిని అనుభవం చేసుకుంటున్నారు మరియు బాప్‌దాదాకి సంతోషంగా ఉంది - అవ్యక్తం అయినా కానీ పిల్లలు గ్రహించారు మరియు సేవాభాగ్యం తీసుకుంటున్నారు.

అన్నింటికంటే ముందు ఈ పద్ధతిగా కలుసుకోవలసి ఉంది. కలుసుకుంటున్నారు, దీంట్లో బాప్‌దాదా సంతోషం అవుతున్నారు. మరియు ఏమి పాట పాడుతున్నారు? ఓహో భాగ్యశాలి పిల్లలు ఓహో!!

పార్టీలతో మాట్లాడిన ముఖ్య మహావాక్యాలు -డ్రామానుసారం ఏ పాత్ర నడవాలో అదే నడవాలి మరియు నడుస్తుంది కూడా. ఇప్పుడు ప్రతీ ఒక్కరు బాబా స్మృతిలో ఉండాలి. సేవలో ముందుకి వెళ్ళాలి, ఎవరైతే నిస్సహాయులు ఉన్నారో వారికి సేవ చేయాలి నలువైపుల చాలా సంతోషంతో. మీకు తెలుసు కానీ మాకు తెలియదు అనే నింద ఎవరి నుండి రాకూడదు. సేవ కూడా చేయండి మరియు వారికి ఉత్సాహ ఉల్లాసాలను ఇచ్చి ముందుకి తీసుకువెళ్ళండి. సందేశం ఇవ్వటం మీ పని, దానిని బాగా చేయండి, యుక్తీయుక్తంగా చేస్తూ ఉండండి. ఏ మూల ఏ జిజ్ఞాసువు మిగిలిపోకూడదు. రకరకాల పద్ధతిలో నలువైపుల సందేశం ఇస్తూ ఉండండి. స్మృతి మరియు సేవ రెండింటినీ సమానంగా ఉంచుకుని ముందుకి వెళ్తూ మరియు తీసుకువెళ్తూ ఉ


Created by Universal Document Converter

ండండి. ఏదో ఒక పద్ధతిలో విశ్వమంతటా సందేశాన్ని వ్యాపింపచేయండి. మీ పరివారంలోని ఆత్మలు నలువైపుల దాగి ఉన్నారు కనుక నలువైపుల సేవా పాత్రని అభినయించండి. సందేశం వ్యాపింపచేయండి, మీ పరివారంలోని ఆత్మలను మీవారిగా చేసుకోండి. సందేశం లభించని ఆత్మలు ఎందరో ఉన్నారు ఇంకా. ధైర్యం పెట్టుకుని ముమ్ముందుకి వెళ్తూ ఉండండి. నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా తీవ్ర పురుషార్థీ భవ అంటూ ప్రియస్మృతులు ఇస్తున్నారు. సదా అమృతవేళ మేల్కొంటూ తీవ్రపురుషార్థీ భవ యొక్క ప్రియస్మృతులను గుర్తు చేసుకుని ముందుకి వెళ్తూ ఉండండి ఎందుకంటే బాబాకి ప్రతీ ఒక్క బిడ్డపై ప్రేమ ఉంది. వేదికపైకి కొద్దిమందే రాగలరు కానీ బాప్‌దాదా పిల్లలందరికీ దూరం నుండే మనస్సుతో ప్రియస్మృతులు ఇస్తున్నారు.

## కార్యవ్యవహారాలు చేసుకుంటూ నా బాబా, మధురమైన బాబా ఈ రెండు మాటలు సదా గుర్తు ఉండాలి, ఈ అలౌకిక ప్రేమపూర్వక సంబంధం సంగమయుగం యొక్క బహుమతి ...15-3-15

అందరి ముఖం నవ్వుతూ ఉంది, బాప్‌దాదాతో మరియు పరస్పరంలో ఒకరితో ఒకరు నవ్వుకుంటూ కలయిక జరుపుకుంటున్నారు. చాలా సమయం తర్వాత ఈరోజు ముందు ఉన్నవారు, వెనుక ఉన్నవారు, ప్రతీ ఒక్కరు నయనాలతో కలయిక జరుపుకుంటున్నారు. నా బాబా... మధురమైన బాబా... ప్రియమైన బాబా... ప్రతీ ఒక్కరి మనస్సు ఇదే పాట పాడుతుంది. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక చూసి ఎంత మంది ఆత్మలు సంతోషిస్తున్నారో! అందరి ముఖాలలో బాబా మిలనం యొక్క సంతోషం కనిపిస్తుంది. దగ్గరగా కూర్చున్నా, దూరంగా కూర్చున్నా కానీ చివరి వాళ్ళకి కూడా మిలనం యొక్క ఉత్సాహ ఉల్లాసాలు బాప్‌దాదాని ఆకర్షించుకుంటున్నాయి. మనస్సుతో జ్ఞాపకం చేసే నా పిల్లలూ! ఓహో అని వస్తుంది బాబా నోటి నుండి. పిల్లల మనస్సులో తండ్రి, తండ్రి మనస్సులో పిల్లలు. అందరి మనస్సులో మిలనం యొక్క సంతోషపు అల కనిపిస్తుంది. కనుక బాబా కూడా ఓహో పిల్లలూ ఓహో అని పాడుతున్నారు. పిల్లలు కూడా ఇదే పాట పాడుతున్నారు – ఓహో బాబా ఓహో. ఓహో అంటే చాలు అందరి ముఖాల్లో సంతోషం యొక్క మెరుపు స్పష్టంగా కనిపిస్తుంది. వాస్తవానికి ఎంత దూరంలో కూర్చున్నా కానీ అందరి మనస్సులో ఓహో బాబా ఓహో మరియు బాబా మనస్సులో ఓహో పిల్లలూ ఓహో. అందరి ముఖాల్లో మనస్పూర్వక మిలనం యొక్క అల స్పష్టంగా కనిపిస్తుంది. నోటితో పాట పాడుతున్నారు కానీ అందరి మనస్సు యొక్క పాట ముఖం ద్వారా కనిపిస్తుంది. ప్రతీ ఒక్కరి ముఖం హర్షితంగా ఉండి ఎంతో మధురంగా నవ్వుతూ కనిపిస్తుంది. బాబా కూడా మనస్సులో ఇదే పాట పాడుకుంటున్నారు – ఓహో పిల్లలూ ఓహో. ప్రతీ ఒక్కరి ముఖం నుండి బాబా ఇదే చూస్తున్నారు, మనస్సుతో బాబా అని అంటున్నారు, మనస్సు యొక్క ధ్వని బాబా దగ్గర స్పష్టంగా కనిపిస్తుంది. బాబా పాట ఇదే ఓహో పిల్లలూ ఓహో, పిల్లల పాట ఇదే – ఓహో బాబా ఓహో. ప్రతీ ఒక్కరి ముఖకవళికల్లో ఓహో ఓహో యొక్క చిహ్నాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. బాబా కూడా ప్రతీ బిడ్డకి ఇదే జవాబు ఇస్తున్నారు – ప్రతీ బిడ్డ మనోభిరాముని యొక్క మనస్సులోని సితారలు. ఓహో


Created by Universal Document Converter

పిల్లలూ, ఓహో సితారలూ ఓహో. అందరి ముఖాల్లో మూర్తి కనిపిస్తుంది. ఓహో ప్రతీ బిడ్డ ఓహో అని మనస్సులో బాబా పాడుకుంటున్నారు. ముఖం చూడాలని ఎంతో సమయం నుండి ఆశ, ఇప్పుడు ప్రత్యక్షంలో కనిపిస్తున్నారు. పిల్లల మనస్సులో ఓహో బాబా ఓహో మరియు బాబా మనస్సులో ఓహో పిల్లలూ ఓహో. ఈ మనస్సు యొక్క పాట మీది మీకే వినిపిస్తుందా అందరికీ మరియు అందరిదీ కూడా వినిపిస్తుంది. బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డ యొక్క మనస్సు యొక్క పాట ఇంతే స్పష్టంగా వింటున్నారు. ఆ మనస్సు యొక్క పాట వింటూ బాప్‌దాదా చాలా మురిపెం పొందుతున్నారు. బాబా ఆ పాట వింటూ మనస్సుతో ఇదే జవాబు ఇస్తున్నారు - ఓహో పిల్లలు ఓహో. ఎంతమంది ఇక్కడ కూర్చున్నారో, అందరి మనస్సుల నుండి నా బాబా, నావారు... ఇదే ధ్వని వినిపిస్తుంది మరియు ప్రతీ ఒక్కరికీ బాబా జవాబు ఇస్తున్నారు. ఎంత దూరంలో ఉన్నా కానీ, ఇక్కడ ఉన్నవారే కాదు, అన్ని దేశాలలో అందరి నోటి నుండి ఓహో బాబా ఓహో అనే పాట బాప్‌దాదా వింటున్నారు. ప్రతీ బిడ్డ ఓహో బాబా, ఓహో నా బాబా అంటూ దీనిలోనే లీనమై ఉన్నారు. ఇది మనస్సు యొక్క పాట కనుక మాట పైకి వినిపించదు కానీ బాబాకి అందరి ధ్వని చేరుకుంటుంది. బాప్‌దాదా కూడా బదులు ఇస్తున్నారు - ఓహో పిల్లలూ ఓహో. ప్రతీ ఒక్కరి మనస్సులో ఎవరు ఉన్నారు? అందరూ ఏమి అంటున్నారు? నా బాబా అంటున్నారు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ పాట విన్నారు కదా! తండ్రి అంటున్నారు నా పిల్లలు అని, పిల్లలు అంటున్నారు నా బాబా అని. ఇది ఎంత మధురమైన మాట! నా బాబా అని ఎవరు అంటున్నారో వారిదే అద్భుతం. ప్రతీ ఒక్కరి మనస్సు నా బాబా! అని పలుకుతుంది. బాబా యొక్క హృదయం ప్రతీ బిడ్డ గురించి అంటుంది - నా పిల్లలు అని. ఎందుకంటే సాకార రూపంలో మనస్సు యొక్క విషయం గుప్తంగా ఉంటుంది కదా! కానీ ప్రతీ ఒక్కరి మనస్సు ధ్వని బాబా యొక్క మనస్సులో స్పష్టంగా ఉంటుంది. పిల్లలు అంటున్నారు నా బాబా, బాబా అంటున్నారు నా పిల్లలు. దీంట్లో ప్రతీ ఒక్కరు అనుభవీలు. ప్రతీ ఒక్కరి నోటి నుండి ఇదే మాట వెలువడుతుంది - నా బాబా, ఓహో బాబా. ప్రతీ బిడ్డకి జవాబు కూడా లభిస్తుంది నా పిల్లలూ అని. ఈ కలయిక విచిత్రమైనది. అందరు ఓహో బాబా ఓహో అంటున్నారు ప్రతీ ఒక్కరు తమ మనస్సుతో తమ తమ మాటల్లో చెప్తున్నారు మరియు బాప్‌దాదా ఇంతమంది పిల్లల యొక్క జవాబు విని, మనస్సు యొక్క ప్రేమని చూసి హర్షిస్తున్నారు. ఈ సంఘటనలో ఈ విషయంలో బాబా గురించి పిల్లలకి తెలుసు, పిల్లల గురించి బాబాకి తెలుసు. ఇద్దరు ఓహో ఓహో ఓహో అని అంటున్నారు. అన్నీ వింటూ పిల్లలందరికీ బాబా జవాబు ఇస్తున్నారు. ప్రతీ ఘడియ ప్రతీ బిడ్డ యొక్క పాటలు పాడుకుంటున్నారు. ఓహో నా బాబా, ఓహో ప్రియమైన బాబా, మనస్సులో లీనమై ఉన్న బాబా ఓహో. మీ ప్రేమ మీకు తెలుసు మరియు నాకు తెలుసు. ప్రతీ ఒక్కరి ముఖం ఒకవేళ మీరు ఇక్కడికి వచ్చి చూసినట్లయితే చాలావరకు అందరి ముఖాలు ఎలా కనిపిస్తున్నాయంటే చాలా సమయం నుండి ప్రేమలో లీనమై ఉన్నట్లు ఉన్నాయి. ఓహో ఓహో ఓహో అని ప్రతీ బిడ్డ మనస్సులో అనుకుంటున్నారు. ఓహో ఓహో అనే ధ్వని ప్రతీ బిడ్డ యొక్క మనస్సు నుండి వినిపిస్తూ ఉంది. అందరి మనస్సులో ఎవరు ఉన్నారు? ఏమంటారు? నా బాబా, మధురమైన బాబా, ప్రియమైన బాబా. మరియు బాబా మనస్సులో ఎవరు ఉన్నారు? సరే, ఇప్పుడిక నా వారు మరియు మధురమైన వారు ఈ రెండు మాటలను గుర్తు పెట్టుకోండి. నా బాబా, మధురమైన బాబా. ప్రతీ బిడ్డ యొక్క మనస్సుతో చూస్తే మనస్సులో


Created by Universal Document Converter

ఎవరు నిండి ఉన్నారు? నా బాబా. ప్రతీ ఒక్కరి మనస్సులో నా బాబా, నా బాబా. ఎందుకంటే ఇది తండ్రి మరియు పిల్లల యొక్క అలౌకిక ప్రేమ, కల్పమంతటిలో ఈ జన్మలోనే ఈ ప్రేమ అనుభవం చేసుకోగలరు. అయితే చెప్పండి, ప్రతీ ఒక్కరి మనస్సులో ఎవరు ఉన్నారు? నా బాబా. ప్రతీ ఒక్కరి ముఖం ఎంత నవ్వుతూ ఉందో! బాప్‌దాదా ఎదురుగా చూస్తున్నారు. ప్రతీ బిడ్డ మనస్సుతో నా బాబా అంటూ ఎంతగా లీనం అయిపోతున్నారంటే తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక యొక్క చిత్రం ప్రతీ ఒక్క బిడ్డ యొక్క మనస్సులో ముద్రించబడిపోతుంది.

అందరి మనస్సులో బాబా స్మృతి ఉంది, ఇప్పుడు దీంట్లో పాస్ అయిపోయారు. కర్మలఖాతా కారణంగా అప్పుడప్పుడు మర్చిపోతున్నా కానీ ఎక్కువమంది మర్చిపోయేది తక్కువే. నా బాబా అనేది ప్రాణప్రదంగా ఎంత పక్కా అయిపోయిందంటే నడుస్తూ తిరుగుతూ కూడా అందరూ నా బాబా, నా బాబా అంటూ ఉంటారు, అస్సలు మర్చిపోరు. మరియు బాబాకి కూడా ఏమి గుర్తు ఉంటుంది? నా పిల్లలు అని. ఉంటుంది కదా! అందరి హృదయంలో ఎవరు ఉన్నారు? పక్కా. పక్కాయేనా? మామూలుగా అయితే అందరికీ తమ జీవన తోడు గుర్తు ఉంటారు కానీ ఇక్కడ అద్భుతం ఏమిటంటే అందరి మనస్సులో బాబా. ప్రతీ ఒక్కరి మనస్సుని అడగండి, మనస్సులో ఎవరు ఉన్నారు? నా బాబా అని అంటారు. మనస్సులో ఎవరు ఉన్నారు? నా బాబా. ప్రతీ పని చేస్తూ కూడా బాబా మాటలే గుర్తు ఉంటాయి. రోజంతా పరిశీలిస్తే కార్యవ్యవహారాలు చేస్తూ కూడా ఎవరి స్మృతి ఉంటుంది? ఎవరిని అనుసరిస్తారు? సాకారంలో ఏమి కనిపిస్తుంది? బాబా హృదయంలో నేను మరియు నా హృదయంలో బాబా. అవును కదా! చేతులెత్తండి. పక్కాయేనా? మామూలుగా అయితే పనుల్లో పడి మర్చిపోయాం అంటారు కానీ ఇక్కడ మర్చిపోవటం అనే పేరే ఉండదు. బాబా మనస్సులో ఎవరు ఉన్నారు? నా పిల్లలు. ఈ సంబంధం సంగమయుగం యొక్క బహుమతి. మంచిది.

ఈరోజు అందరికీ మిలనం జరిగింది కదా! ఇప్పటి ఈ మిలనం సదా గుర్తు ఉంటుంది. ఆత్మ మరియు పరమాత్మ యొక్క మిలనం సాధారణ మిలనం కాదు. మనస్సులో ఎవరు ఉన్నారు అని ఎవరిని అడిగినా కానీ నా బాబా అని అందరూ అంటారు. ఇది ఎంత ప్రాణ ప్రదమైన ప్రేమ.

జానకీ దాదీతో - యజ్ఞంలో మీరు ఒక ఉదాహరణ. అనారోగ్యం ఉంది అయినా కానీ హాజరు అయిపోయారు. దాదీ క్లాసులోకి రాకపోతే ఖాళీ ఖాళీగా అనిపిస్తుంది. ( గుల్జార్ దాదీ యొక్క డాక్టరు సమయానికి సరి చేసేస్తున్నారు) ఎవరు చేసినా కానీ ధైర్యం మాత్రం దాదీదే. మంచిది. అందరి దృష్టి మీ పైనే ఉంది. మా దాదీ... మా దాదీ... అంటూ. నా బాబా ఎలాగో అలాగ మా దాదీ.

వీడ్కోలు సమయంలో - ( మైకు పెట్టటానికి బాప్‌దాదా నిరాకరించారు కానీ బాప్‌దాదా చెప్పిన మహావాక్యాలు ఇవి) పాత విషయాలు ఏవైతే ఉన్నాయో వాటిని మర్చిపోండి. జరిగిపోయిందేదో జరిగిపోయింది. పాత విషయాలు ఎదురుగా వస్తే బాబా స్మృతి ఉండదు, ఇప్పుడు ఒక్క శివబాబానే స్మృతి చేయండి. ఇప్పుడు చాలా శక్తిశాలి యోగం యొక్క అవసరం ఉంది. అన్ని వైపుల వారికి ఇది చెప్పండి. మరియు పాత విషయాలు అన్నింటినీ తొలగించుకుని ఒకే బాబా యొక్క యోగంతో శక్తిశాలి వాతావరణాన్ని తయారుచేయండి. మరియు సేవ కోసం ఏదొక కొత్త ప్లాన్ తయారుచేయండి. ఏదైనా సేవా కార్యక్రమం తయారైనప్పుడు దాంట్లో అందరు

Created by Universal Document Converter

వేర్వేరు అయిపోతే ఆ సేవా ప్లాన్ సఫలం అవ్వదు. సంఘటనాశక్తితోనే ఆ సేవాప్లాన్ సఫలం అవుతుంది. ఇప్పుడు 10 నిమిషాలు మంచిగా శాంతిని అనుభవం చేస్కోండి, యోగం చేయండి. మంచిది.

**10-4-15**

డ్రామా నిర్ణయం ప్రకారంగా బాప్‌దాదా యొక్క రథం అయిన గుల్జార్ దాదీకి ఆరోగ్యం బాలేదు కనుక వైద్యం నిమిత్తం ముంబయి (బొంబాయి) వెళ్ళారు. కొన్ని రోజులు ఆసుపత్రిలో ఉన్నారు. ప్రస్తుతానికి పార్లా సేవాకేంద్రంలో ఉంటున్నారు. శరీరం కొంచెం బలహీనంగా ఉన్న కారణంగా సాకార రూపంలో గుల్జార్ దాదీ మధువనం రాలేకపోయారు. కానీ ఇది చివరి మిలనం కనుక శాంతివనంలో 25 వేల మంది సోదరీసోదరులు బాబా మిలనానికి వచ్చి ఉన్నారు. 9వ తారీఖు రాత్రి 11 గం నుండి 5 గం వరకు అందరు అఖండ యోగభట్టీ చేశారు. తిరిగి ఉదయమే అందరు విశేషంగా అంతర్ముఖి అ య్యి అవ్యక్తవతనంలో విహరిస్తూ మధ్యాహ్నం 2 గం॥లకే అందరు డైమండ్ హాలుకి చేరుకున్నారు. ఆ తర్వాత పార్లా సెంటరులోనే గుల్జార్ దాదీ భోగ్ పెట్టారు. అవ్యక్త బాప్‌దాదా గుల్జార్ దాదీ తనువులోకి వచ్చి ఈ క్రింది మహావాక్యాలు చెప్పారు - (ముంబయి నుండి వీడియో ద్వారా అందరు బాప్‌దాదాని వీక్షించారు) మీ స్వ స్వరూపం, భవిష్య స్వరూపం మరియు సంగమయుగం యొక్క మహాన్ స్వరూపం మూడు రూపాల గురించి తెలుసు కదా? ఒక్క సెకనులో మూడు స్వరూపాలు ఎదురుగా వస్తున్నాయా? ఈ సమయంలో బాప్‌దాదా పిల్లల యొక్క వర్తమాన బ్రాహ్మణ స్వరూపం యొక్క మహిమ చూస్తున్నారు. ప్రతీ ఒక్కరి మహిమ చాలా గొప్పది ఎందుకంటే మొత్తం కల్పంలో అన్నింటికంటే భాగ్యశాలి స్వరూపం ఈ సంగమయుగి స్వరూపమే. సంగమయుగం యొక్క భాగ్యాన్ని ప్రతీ ఒక్కరు అనుభవం చేసుకుంటున్నారు. ఓహో సంగమయుగి వరదాని సమయం ఓహో!! మంచిది. బాప్‌దాదా అయితే చూస్తున్నారు, ప్రతీ ఒక్క బిడ్డ కూడా మీ భవిష్య స్వరూపాన్ని తెలుసుకుని హర్షిస్తున్నారు. మంచిది.

(వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముంబయిలో ఉన్న గుల్జార్ దాదీతో జానకీ దాదీ మాట్లాడుతున్నారు)

గుల్జార్‌దాదీకి మరియు పార్లా నివాసీయులకు జానకీ దాదీ చాలా చాలా ప్రియస్మృతులు మరియు

శుభాకాంక్షలు ఇస్తున్నారు. డ్రామాలో ఏది జరిగిందో అది మంచిది. అందరు సంతోషంగా బాబాని కలుసుకున్నారు. ఏదీ కోల్పోలేదు కదా! ఎందుకంటే బాబా మరియు పిల్లలు అందరు కలిసి కూర్చున్నాం. అందరు బాబా నుండి దృష్టి తీసుకున్నారు. గుల్జార్ దాదీ ఎప్పుడూ నన్ను తనతో పాటు సభలోకి తీసుకువచ్చేవారు, ఈరోజు అలా జరగలేదు. ఈరోజు దాదీ పార్లాలో ఉన్నారు, మనల్ని అందరినీ బాప్‌దాదాతో కలిపించారు, అందరు చాలా చాలా సంతోషపడుతున్నారు.


Created by Universal Document Converter

డ్రామా జ్ఞానం మనల్ని శాంతిగా చేసేస్తుంది. ఇప్పుడు అందరు సంతోషమయ్యారు కదా! అందరికీ బాప్‌దాదా యొక్క అనుభూతి అయ్యింది కదా! అనుభూతి మరియు భావన, బాబా మిలనం యొక్క అనుభూతి మనకి ఏదైతే కావాలో ఆ అనుభూతిని మనం పోగొట్టుకోలేదు. బాబాకి మనం పిల్లలం, బాబా మిమ్మల్ని మమ్మల్ని ఎక్కడ కూర్చోబెట్టారో కదా! సూక్ష్మంగా బాబా మనందరికీ ఎంతో శక్తినిచ్చారు. బాబా యొక్క శక్తి మనందరికీ లభిస్తుంది. బాబాకి మనపై ఎంత ప్రేమో కదా!

నిర్వైర్ అన్నయ్యకి కూడా ఆరోగ్యం బాలేదు. బాప్‌దాదా నిర్వైర్ అన్నయ్య మస్తకంపై చేయి పెట్టారు.బాప్‌దాదా అతి స్నేహంతో అందరికీ పండుని చూపిస్తూ... ఈ పండు మీ నోట్లోకి వస్తున్నట్లు అందరు అనుభూతి పొందండి అని చెప్పారు.

**ఏ పిల్లలైతే స్మృతిలో ఉంటారో వారు సదా బాప్‌దాదా హృదయంలో ఇమిడి ఉంటారు, మా సత్యయుగీ రాజ్యం ఇప్పుడు రానే వచ్చింది... అందరి మనస్సులో ఇదే సంతోషం ఉంది. అందరు ఈ యుగాన్ని తీసుకురావటంలో నిమగ్నమై ఉన్నారు.... 14-10-15**

స్నేహి పిల్లలందరి యొక్క ప్రియస్మృతులు బాప్‌దాదాకి చేరుకుంటున్నాయి. ప్రతీ ఒక్కరి మనస్సు ఇదే అంటుంది – నా బాబా. మరి బాప్‌దాదా ఏమంటున్నారు? నా పిల్లలు. ఈ సంభాషణ చాలా సుందరమైనది. హాలుని చూసి, హాలులో కూర్చుని ఉన్న అలంకారమైన పిల్లలను చూసి బాప్‌దాదా సంతోషిస్తూ ఉన్నారు. ఓహో పిల్లలూ ఓహో అని అనుకుంటున్నారు మనస్సులో. ప్రతీ ఒక్కరి ముఖంలో బాబా మిలనం యొక్క సంతోషపు అల కనిపిస్తుంది. ఈ మిలనం ఎంత విలువైనది! ప్రతీ ఒక్కరి మనస్సులో మరియు బాప్‌దాదా యొక్క మనస్సులో కూడా ఇదే అనిపిస్తుంది – ఓహో పిల్లలూ ఓహో ! పిల్లల యొక్క మనస్సులో ఏమి వస్తుంది? ఓహో బాబా ఓహో! ఈ కలయిక ఎంత ప్రియమైనది! ప్రతీ ఒక్కరి మనస్సులో ఇదే మాట – నా బాబా. మరియు బాబా యొక్క హృదయంలో ఏముంది? ఒకొక్క బిడ్డ, దూరంగా కూర్చుని ఉన్నా, దగ్గరగా కూర్చుని ఉన్నా కానీ ఎక్కడ కూర్చున్నారు? ఏ ఆసనంపై కూర్చున్నారు? మీకు ఎక్కడ చోటు దొరికింది? ప్రతీ బిడ్డ బాప్‌దాదా యొక్క హృదయంలో ఉన్నారు. రెండు మాటలు వినిపిస్తున్నాయి. 1. ఓహో బాబా ఓహో 2. బాబా అంటున్నారు – ఓహో మధురమైన పిల్లలు ఓహో. ప్రతీ ఒక్కరు హృదయంలో లీనం చేసుకుని ఆ తర్వాత నయనాల ద్వారా చూస్తూ ఏ పాట పాడుతున్నారు? అందరి హృదయం నుండి ఒకే మాట వస్తుంది – నా బాబా మరియు బాబా నోటి నుండి ఏమి వస్తుంది? నా పిల్లలు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ మిలనం ఎంత అద్భుతమైనది! తండ్రి కూడా ఎంతో హర్షిస్తున్నారు. ఇది కూడా ఏమీ కాదు కానీ స్థూలంగా ఎక్కడో ఇళ్ళల్లో ఉన్నారు, స్థూలంగా ఈ హాలులో ఉన్నా కానీ తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక ఎంతో అతీతమైనది మరియు ప్రియమైనది. చాలామంది పిల్లలు బాబా హృదయంలో ఇమిడి ఉన్నారు. బాబా కూడా ఒకొక్క బిడ్డని చూసి చివర్లో కూర్చున్నా కానీ బాబా యొక్క హృదయంలో ఇమిడి ఉన్నారు. బాబా కూడా


Created by Universal Document Converter

పిల్లలను ఈ కళ్ళ ద్వారా చూసి ఎంతో సంతోషిస్తున్నారు ఓహో పిల్లలు ఓహో అని. ఒకొక్క బిడ్డ, తండ్రి యొక్క నయనాల వెలుగు. అందువలన మీరందరు పరస్పరంలో నయనరత్నం అని బిరుదు ఇచ్చుకుంటూ ఉంటారు. ఎక్కడ ఉంటున్నా కానీ స్మృతిలో ఉండే పిల్లల నయనాలలో బాబా ఉంటారు, బాబా హృదయంలో పిల్లలు ఉంటారు. బాబా హృదయంలో ఇమిడి ఉన్నట్లుగా మిమ్మల్ని మీరు చూసుకుంటున్నారు కదా! ఈ దృశ్యం సంగమయుగం యొక్క విచిత్ర దృశ్యం, అది ఇప్పుడు బాప్‌దాదా చూస్తున్నారు. ఇక్కడ హాలులో కుర్చీలో కూర్చుని ఉన్నారు కానీ బాప్‌దాదా ఏమి అనుభవం చేసుకుంటున్నారు? అందరు తన హృదయంలో లీనమై ఉన్నట్లుగా హృదయదీపాలుగా చూస్తున్నారు. ప్రతీ ఒక్క దీపాన్ని చూసి బాప్‌దాదా ఎంతో సంతోషిస్తున్నారు. ఓహో పిల్లలు ఓహో. బాబా కూడా పిల్లలు లేకుండా ఉండలేరు మరియు పిల్లల కూడా బాబాని సన్ముఖంగా కలుసుకుని చాలా చాలా అనుభవం చేసుకుంటున్నారు. ఇప్పుడు కూడా అనుభవం చేసుకుంటున్నారు. అందరి హృదయంలో ఎవరున్నారు? ఏమంటారు అందరు? నా బాబా. మరియు బాబా హృదయంలో ఎవరు ఉన్నారు? నా పిల్లలు. తండ్రి మరియు పిల్లల యొక్క మనస్సు యొక్క మిలనం ఈ సంగమయుగంలోనే ప్రాప్తిస్తుంది. అయితే అందరి హృదయంలో ఉవరు ఉన్నారు? నా బాబా. బాబా హృదయంలో ఎవరు ఉన్నారు? మధురమైన పిల్లలు. ప్రతీ ఒక్కరు శక్తిననుసరించి అనుభవం చేసుకుంటున్నారు. ఇద్దరి వైపు నుండి హృదయంలో ఉన్నది ఎవరు? నా బాబా, బాబా హృదయంలో ఎవరు? నా పిల్లలు. ఈ అద్భుతమైన కలయికను పిల్లలైన మీరే చేసుకోగలరు. నా బాబా మరియు బాబా హృదయంలో ఎవరు? నా పిల్లలు, ఈ మిలనం ఈ సంగమయుగంలోనే జరుగుతుంది. ఎక్కడి నుండి ఎక్కడికి వచ్చారో చూడండి. ప్రతీ ఒక్కరి హృదయం ఏమి అంటుంది? నా బాబా. బాబా హృదయం ఏమి అంటుంది? నా పిల్లలు, నా గారాభ పిల్లలు. పిల్లలైన మీ ప్రతీ ఒక్కరి మనస్సులో బాబా ఎలాగైతే ఇమిడి
ఉన్నారో అలాగే అందరి మనస్సులో బాబా ఉండాలి, ఈ పురుషార్థం పిల్లలు చేస్తున్నారు కూడా మరియు తండ్రి పిల్లల యొక్క పురుషార్థాన్ని చూసి సంతోషిస్తున్నారు ఎందుకంటే ఎక్కడ బాబా ఉంటారో అక్కడ ఏ విషయము రాలేదు. బాబా హృదయంలో పిల్లలు, పిల్లల హృదయంలో బాబా. ఇలా అనుభవం అవుతుంది కదా! బాప్‌దాదా కూడా ప్రతీ బిడ్డని చూసి ఎంత హర్షిస్తారు. మనస్సు నుండి ఏమి వెలువడుతుంది? ఓహో పిల్లలు ఓహో. ఇప్పుడు అందరి హృదయాల్లో ఎవరు ఉన్నారు? నా బాబా. మరియు బాబా హృదయంలో ఎవరు ఉన్నారు? ఓహో పిల్లలు ఓహో. హాలులో దృశ్యాన్నంతటినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు.

**ప్రభు ప్రియుల సంఘటన కల్పం మొత్తంలో ఈ గొప్ప సమయంలోనే జరుగుతుంది, ప్రతీ బిడ్డ హృదయంలో బాబా, బాబా హృదయంలో గారాభ పిల్లలు ...3-11-15**

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలను చూసి హర్షిస్తున్నారు ఎందుకంటే ప్రతీ బిడ్డ బాబాని చూసి హర్షితమై మిలనం జరుపుకుంటున్నారు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ


Created by Universal Document Converter

ఆత్మిక కలయిక ఎంత ప్రియమైనది. ఈ మిలనం అమరులుగా తయారుచేసే మిలనం. ప్రతీ బిడ్డ అమర భవ యొక్క వరదానీలు. ఏదయినా కానీ పిల్లలు తండ్రిని కలుసుకోవటంలో సదా బిజీగా ఉన్నారు. అందరి నోటి నుండి ఏమి వస్తుంది? ఓహో బాబా ఓహో. మరియు తండ్రి నోటి నుండి కూడా ఇదే మాట వస్తుంది – ఓహో నా గారాభ పిల్లలు ఓహో ఓహో. అందరి నోటి నుండి ఓహో ఓహో అనే మాట వినిపిస్తుంది. అందరి నోరు ఓహో ఓహో అనే పాట పాడుతుంది. బాప్‌దాదా కూడా జవాబు ఇస్తున్నారు ఓహో పిల్లలు ఓహో అంటూ. దూరంగా ఉన్నా, దగ్గరగా ఉన్నా పిల్లలందరి హృదయం యొక్క మాటకి జవాబు ఇస్తున్నారు. బాబా అంటున్నారు ఓహో పిల్లలు ఓహో మరియు పిల్లలు అంటున్నారు - ఓహో బాబా ఓహో. ఓహో ఓహో అనే ఈ పాట మారుమ్రోగుతుంది. అందరి ముఖం నుండి స్వతహాగానే ఓహో ఓహో అని వెలువడుతుంది. ఈరోజు కూడా అందరి నోటి నుండి శుభాకాంక్షలు వినిపిస్తున్నాయి. అందరు సంతోషంతో ఒకే పాట పాడుతున్నారు –ఓహో బాబా ఓహో. బాబా నోటి నుండి ఓహో గారాభ పిల్లలు ఓహో. ఈ సమయంలో సభలో ఉన్న అందరి హృదయ ధ్వని ఇదే – ఓహో బాబా ఓహో! బాబా ధ్వని ఓహో పిల్లలు ఓహో. అందరు ఓహో ఓహో. పురుషార్థీలు, నెంబరువారీగా ఉంటారు కానీ ప్రతీ ఒక్కరి మనస్సు యొక్క ధ్వని ఒక్కటే ఓహో ఓహో. ఏమి ఆలోచిస్తున్నారు. ఓహో ఓహో అంటున్నారు. మీ అందరి మనస్సు యొక్క ధ్వని ఓహో ఓహో కదా! బాబా అంటారు ఓహో గారాభ పిల్లలు ఓహో ; పిల్లలు అంటారు ఓహో బాబా ఓహో. అయితే కూర్చున్నవారందరు ఎవరు? ఎక్కడి నుండి వచ్చినా కానీ ఇది ఎవరి సంఘటన? నెంబరువారీ అయినా కానీ అందరు బాబా పిల్లలే అందరు బాబా ఎలాగైతే ఓహో ఓహోయో అందరి హృదయాల్లో ఏమి మ్రోగుతుంది? ఓహో బాబా ఓహో . బాబా హృదయంలో ఏ పాట మ్రోగుతుంది? ఓహో పిల్లలు ఓహో. నెంబరువారీ అయినా కానీ అందరి జీవిత లక్ష్యం ఏమిటి? విశ్వంలో ఓహో ఓహో సంఘటన చూడాలంటే ఎక్కడ కనిపిస్తుంది?

ఈరోజు కూడా ఇక్కడ బాప్‌దాదా ఓహో ఓహో సంఘటన చూస్తున్నారు. నెంబరువారీ అయినా కానీ ఓహో ఓహో. అందరు ప్రభు ప్రియులు. ఈ సంఘటన ప్రభు ప్రియులది. ప్రతీ ఒక్కరు నెంబరువారీ అయినా కానీ ముఖ్య ఆధారం అందరిదీ ఒక్కటే. అందరి నోటి నుండి, హృదయం నుండి ఏమి వెలువడుతుంది? ఓహో బాబా ఓహో. మరియు బాబా నోటి నుండి ఏమి వెలువడుతుంది? కూర్చోవటంలో ముందు వెనుక ఉన్నా కానీ ప్రతీ బిడ్డ బాబాకి గారాభమైనవారు. బాబా కూడా ప్రతీ ఒక్కరినీ అదే రూపంలో చూస్తున్నారు. అందరి హృదయంలో ఎవరున్నారు? అని అడిగితే ఏమంటారు? ఓహో బాబా ఓహో. మరియు బాబా హృదయంలో ఎవరు? ప్రతీ బిడ్డ ఉన్నారు. నెంబరు ఉంది కానీ అందరు గారాభమే.

ఈనాటి ఈ సంఘటనని ఏమంటారు? ప్రతీ ఒక్కరు తండ్రికి గారాభం. ఇలా అనుభవం చేసుకుంటున్నారు కదా! అందరి హృదయాల్లో ఒకే బాబా ఉన్నట్లు అందరి ముఖాల ద్వారా అనుభవం అవుతూ ఉంది. బాబా కూడా ప్రతీ బిడ్డని చూసి నవ్వుకుంటున్నారు ఓహో పిల్లలు ఓహో అని. ఈ సమయంలో ఈ మిలనం ఎంత గొప్పది. కల్పమంతటిలో గొప్ప సమయం ఏది అంటే అది ఇదే. అందువలనే సంగమయుగం గొప్పయుగం అనే మహిమ ఉంది. బాప్‌దాదా ఇదే గొప్పతనంతో పిల్లలను కలుసుకుంటున్నారు. పిల్లలు అంటున్నారు - బాబా గొప్పవారు అని, బాబా ఏమంటున్నారు? ఎలాంటి పిల్లలు అయినా కానీ బాబాకి అతి ప్రియమైనవారు. నెంబరువారీ


Created by Universal Document Converter

అయినా కానీ బాబాకి ప్రతీ బిడ్డ ప్రియమే. బాబా యొక్క ప్రేమ ప్రతీ బిడ్డకి అనుభవమే. ప్రేమతో ఏమంటున్నారు? నా బాబా. మరియు బాబా ఏమంటున్నారు? ఒకొక్కరినీ నా బిడ్డా అని అంటున్నారు. ఒకరికంటే ఒకరు ప్రియము.

ఈరోజు మిలనం యొక్క రోజు. ఎంతమంది పిల్లలు ఉన్నా, ఎక్కడ ఉన్నా, ఎలా ఉన్నా కానీ బాబాకి ప్రియమైనవారు. అవునా? ప్రతీ ఒక్కరు బాబాకి ప్రియము. చేయి ఎత్తండి. చూడండి, అందరి చేతులు చూడండి ఇక్కడికి వచ్చి. దాదీ ఇక్కడికి వచ్చి చూడండి - వీళ్ళందరికీ ఎంత ప్రేమ ఉందో. అందరు ప్రేమ యొక్క చేయి ఎత్తుతున్నారు. ఇక్కడి నుండి కూడా చూస్తున్నారు. ఇక్కడ కూర్చుని కూడా చూడవచ్చు. ఎక్కడ కూర్చున్నా కానీ ఎవరు కూర్చున్నారు? అవును, వచ్చి చూడండి ఎంత ఆనందం వస్తుందో. బాబాకి ప్రియమైనవారు, గారాభమైన వారు కూర్చున్నారు మరియు ఎంత సాధారణంగా కూర్చున్నారో. అందరు బాబాకి ప్రియమైనవారే కదా! చేయి ఎత్తండి. వచ్చి ఈ దృశ్యాన్ని చూడండి, అందరు ఎలా నవ్వుతున్నారో! అందరి మనస్సు యొక్క పరిస్థితి ముఖంలో కనిపిస్తుంది. అందరి హృదయంలో ఎవరు ఉన్నారు? ఏమంటారు? నా బాబా. అందరు బాబాకి ప్రియమైనవారు, గారాభమైనవారు కదా! అవునా? చేయి ఎత్తండి. చూడండి, బాబా చూస్తున్నారు, మీకు కనిపించటం లేదు కానీ బాబా అంటున్నారు ఒకసారి ఇక్కడికి వచ్చి సభను చూడండి. ఎంత ప్రియమైనవారో! ఎంత గారాభమైనవారో! రండి (బాప్‌దాదా జానకీ దాదీని పిలుస్తున్నారు) నిల్చుని చూడండి. (అద్భుతమైన బాబా ఓహో బాబా ఓహో, బాబా చాలా మంచి సభ) ప్రతీ బిడ్డ గారాభమైనవారు.

## (15-12-11) రివైజ్ మురళీ వీడియో చూపించారు ...... 30-11-15

ఈరోజు ప్రియమైన అవ్యక్త బాప్‌దాదా యొక్క అవతరణా దినోత్సవం. కర్ణాటక, ఇండోర్, భోపాల్ మరియు దేశ విదేశాల నుండి సుమారు 22 వేల మంది అక్కయ్యలు అన్నయ్యల గ్రూపు శాంతివనంలో యోగ తపస్యా భట్టీ చేసుకుంటున్నారు. నలువైపుల అవ్యక్త వాతావరణంలో ప్రియమైన అవ్యక్త బాప్‌దాదాను ఆహ్వానం చేస్తున్నారు. కానీ డ్రామా క్రొత్త దృశ్యాన్ని చూపిస్తుంది. గుల్జార్ దాదీ అహ్మదాబాద్‌లో ఉన్నారు, చలి దగ్గు కారణంగా విశ్రాంతి తీసుకోమని వైద్యులు సలహా ఇచ్చారు. అందువలన ఈరోజు అందరు తమ తమ అవ్యక్తస్థితి ఆధారంగా అవ్యక్త మిలనం చేసుకుంటున్నారు. మరియు **15-12-11** యొక్క అవ్యక్త బాప్‌దాదా యొక్క మధుర మహావాక్యాలను వీడియో ద్వారా చూపించారు. జానకీ దాదీ, రతన్‌మోహి దాదీ, విశేష ముగ్గురు అన్నయ్యలు యోగం చేయించారు. డ్రామాలో సంగమయుగం యొక్క ఈ మిలనం చాలా చాలా అమూల్యమైనది మరియు అతీతమైనది, ప్రియమైనది. ఇది కూడా అకస్మాత్తు లాటరీ, ఇది భాగ్యవంతులైన పిల్లలకే లభిస్తుంది...**31-12-15**

ఈరోజు మనస్సుకి ప్రియమైన ప్రతీ బిడ్డ తమ మనస్సుకి ప్రియమైన తండ్రితో కలుసుకుంటున్నారు. బాప్‌దాదా కూడా నలువైపుల ఉన్న ఒకొక్క బిడ్డని చూసి సంతోషిస్తున్నారు. నా నయనాలలో నిండి ఉన్న ప్రతీ బిడ్డ ఓహో అని అనుకుంటున్నారు. ఎందుకంటే ప్రతీ ఒక్కరిలో


Created by Universal Document Converter

ఏదొక విశేషత ఉంది, ఆ విశేషత కారణంగానే తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక జరుగుతుంది. ఎక్కడి నుండి వచ్చినా కానీ అందరు బాబాకి గారాభమైనవారు. ప్రతీ ఒక్కరు చాలా ప్రేమతో ఓహో బాబా ఓహో అంటూ కలయిక జరుపుకుంటున్నారు. ప్రతీ బిడ్డ వెనుక కూర్చున్నా కానీ, ముందు కూర్చున్నా కానీ, ముఖ్యంగా వెనుక కూర్చున్న వారు చేయి ఎత్తండి. తండ్రి మరియు పిల్లల కలయిక యొక్క సంతోషం ముఖంలో ఎంతగానో కనిపిస్తుంది. ప్రతీ ఒక్కరి మనస్సు నుండి ఇదే మాట ఓహో బాబా ఓహో. సాకారంలో సన్ముఖంగా కలుసుకునే ఈ అవకాశం మీరు ఇచ్చారు కనుక ప్రతీ బిడ్డ సన్ముఖంగా కలుసుకునే స్వర్ణిమ అవకాశాన్ని పొందుతున్నారు. బాబా కూడా పిల్లలను కలుసుకునే ఈ అవకాశాన్ని చూసి ఎంతగానో మురిసిపోతున్నారు. ఇంత పెద్ద సభ చూసి బాబా కూడా మాటిమాటికీ ఓహో పిల్లలు ఓహో అంటున్నారు. ఈ మిలనం ఎంతో గొప్పది. మిలనం చేసుకునేటందుకు పిల్లలు ఎక్కడెక్కడి నుండో వచ్చి చేరుకున్నారు. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ మిలనం ఎంతో అతీతమైనది మరియు ప్రియమైనది. ప్రతీ ఒక్కరి నయనాలలో తండ్రి మరియు పిల్లల కలయిక యొక్క ఆనందం నయనాలలో ఉంది. ఈ సభలో ఉన్న ఒకొక్క బిడ్డ ఓహో బాబా ఓహో అనే పాట పాడుతున్నారు. ఈ మిలనం సదా హృదయంలో ముద్రింపబడుతుంది. ఎప్పుడు కావాలంటే అప్పుడు ఈ దృశ్యాన్ని ఎదురుగా తెచ్చుకుంటే ఎంతో సుఖం అనుభూతిలోకి వస్తుంది. మనస్సు నుండి వెలువడుతుంది – ఓహో బాబా మీ యొక్క ఆత్మిక దృష్టి, ఇలా ఒకొక్క బిడ్డ చూసి ఎంతగానో హర్షిస్తున్నారు. ఓహో పిల్లలు ఓహో అంటూ ఎదురుగా బాబాని కలుసుకుంటున్నారు. ప్రతీ ఒక్కరి నయనాలు ఈ మిలనంలో ఎంత సంతోషం అయ్యాయంటే ప్రతీ ఒక్కరు అనుకుంటున్నారు – సాకార ప్రపంచంలో సాకార రూపంలో తండ్రి మరియు పిల్లల యొక్క ఈ కలయిక అద్భుతమైనది అని. ప్రతీ ఒక్కరి మనస్సు అంటుంది – ఓహో బాబా ఓహో. బాబాతో ఈవిధంగా కలుసుకుంటాం అని మేము అనుకోలేదు కానీ ఈ మిలనం చాలా చాలా చాలా ప్రియమైనది అంటున్నారు. ఇలా కలుసుకుంటాం అని ఈ మిలనం గురించి కలలో కూడా అనుకోలేదు అంటున్నారు. కానీ తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక జరిగింది. పిల్లలు బాబాని చూసి ప్రసన్నం అయ్యారు, ఓహో బాబా ఓహో. మరియు బాబా కూడా పిల్లలను చూసి సంతోషం అయ్యారు. ఓహో ఓహో ఓహో ఇదే మాట. ప్రతీ ఒక్కరి సంతోషపు అల వారి ముఖంలో మెరుస్తూ కనిపిస్తుంది. అందరి నోటి నుండి ఇదే మాట వెలువడుతుంది – ఓహో బాబా ఓహో. ఈరోజు మీరు మిలనం యొక్క స్వరూపాన్ని అనుభవం చేయించారు అంటున్నారు. హాలు అంతటా ప్రతీ ఒక్కరి హృదయం నుండి ఒకే మాట వస్తుంది – ఓహో మధురమైన బాబా ఓహో. ఇటువంటి మిలనాన్ని చూసి ఈ మిలనం యొక్క నషాలో నిమగ్నమైన ఆత్మలుగా కనిపిస్తున్నారు. అందరి నుండి ఒకే మాట – ఓహో బాబా ఓహో, ప్రతీ ఒక్కరి హృదయం ఇదే మాట అంటుంది, సభలో ఉన్న అందరి మనస్సు యొక్క పాట చాలా మధురంగా వినవస్తుంది. ఈ పాట ఎంత ప్రియమైనది! సాకార రూపంలో ఈ కలయిక చాలా అమూల్యం. డ్రామాలో సంగమయుగం యొక్క ఈ మిలనం అతీతమైనది మరియు ప్రియమైనది. ప్రతీ ఒక్కరి హృదయంలో నా బాబా, నా బాబా, నా బాబా ఇదే ఉంది. ఇక్కడికి వచ్చి ఎదురుగా చూసినట్లయితే అందరి మస్తకం మెరుస్తూ కనిపిస్తుంది. కాంతి కనిపిస్తుంది ఎందుకంటే తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక ఇంత సాకారంలో ఇంత సమీపంగా జరుగటం చూసి అందరు


Created by Universal Document Converter

తమని తాము భాగ్యవంతులుగా అనుభవం చేసుకుంటున్నారు. పిల్లలు బాబాతో పాటు ఉంటూ కూడా తమ సహయోగులను కలుసుకోవటం చూసి అకస్మాత్తుగా లాటరీ తగిలినట్లుగా లీనమైపోయారు. సంగమయుగంలో తండ్రి మరియు పిల్లల కలయికకి ఈ మిలనం ఒక ఉదాహరణ. అది కూడా సాకార రూపంలో మిలనం, ఇదయితే స్వప్నంలో కూడా లేదు కదా కానీ మీ అందరి హృదయాల్లో ఈ మిలనం సదాకాలికంగా నిండిపోయింది. ప్రతీ ఒక్కరి హృదయంలో ఏమి ఉంది? ఈ మిలనం స్వయంగా తండ్రి మరియు పిల్లల యొక్క మిలనం. ఇది ఎంత గొప్పదో ఆలోచించండి. అందరు ఈ రోజు కోసమే ఎదురుచూసేవారు. సాకార రూపంలో ఈ మిలనం చాలా అమూల్య మిలనం. కనుక ఆ తర్వాత కూడా మాటిమాటికీ మనస్సులో ఈ మిలనం యొక్క స్వరూపం రావాలి ఆవిధంగా కలుసుకోండి. ఇప్పుడు కూడా మిలనం జరుగుతున్నట్లుగా అప్పుడు కూడా అనుభవం అవ్వాలి. తండ్రి మరియు పిల్లల యొక్క కలయిక ఎంత ప్రియమైనది! బాబా నాతో కలుసుకున్నారు అని ఎంత సంతోషం!

తండ్రి మరియు పిల్లల యొక్క అవ్యక్త మిలనం ఏవిధంగా ఉంటుందో ఆ అనుభవం ఈరోజు అందరి మనస్సులో ఉంది. ఆ అనుభవాన్ని పిల్లలందరికీ బాప్‌దాదా చేయిస్తున్నారు. అందరు జరుపుకున్నారు ఈ మిలనాన్ని. సాధారణ విషయం కాదు ఇది. కలుసుకునే భాగ్యాన్ని పొందటం, ఇది అందరికీ లభిస్తుంది. కానీ లభించిన భాగ్యాన్ని అనుభవంలోకి తెచ్చుకోవాలి. చాలామంది ఉన్నారు కానీ నిజంగా అనుభవం చేసుకోవటం అనేది భాగ్యం.

ఈరోజు బాప్‌దాదా ఇటువంటి పిల్లల యొక్క భాగ్యాన్ని చూస్తున్నారు-వీరు ఏవిధంగా మనస్సుతో మిలనం జరుపుకుంటున్నారో అని, పాటలు పాడుతూ స్మృతి చేస్తున్నారో అని. ఈ భాగ్యం కూడా ఎవరిదివారిదే. సాకారంలో భాగ్యం ప్రాప్తించింది. ఇటువంటి భాగ్యం భాగ్యశాలులకే లభిస్తుంది.

బాప్‌దాదా ఈనాటి మిలనాన్ని చూసి చాలా సంతోషిస్తున్నారు, పిల్లలు సాకారంలో మిలనం చేసుకున్న అనుభవం పొందుతున్నారని. ప్రతీ ఒక్కరి మనస్సులో ఎవరున్నారు? బాబా. నా బాబా, ప్రియమైన బాబా. బాబా మనస్సులో రాత్రి పగలు పిల్లలే పిల్లలు ఉంటారు. ఎందుకంటే అందరి మనస్సులో ఇప్పుడు బాబాయే స్మృతి ఉన్నారు. కలుసుకునేది కూడా బాబానే. బాబా చూశారు, బాబా ఎంత భోళాభండారీయో అంటే స్మృతి చేశారు ప్రాప్తి పొందారు. అవును కదా. బాబాతో మిలనం జరుగుతుంది అనేవారు చేయి ఎత్తండి. బాబా అయితే పిల్లల ముఖాన్ని చూసి సంతోషిస్తున్నారు ఎంత సమయం వేరుగా ఉన్నారో ఇప్పుడు కలుసుకున్నారు కనుక కలయిక యొక్క సంలగ్నతలో లీనమై ఉన్నారు. బాప్‌దాదాకి కూడా పిల్లలని కలుసుకుని సంతోషంగా ఉంది. ఎవరైనా తప్పిపోయి దొరికితే ఎంత సంతోషంగా ఉంటుంది అలాగే ఇక్కడ కూడా చాలాకాలంగా వేరు అయిపోయారు కానీ ఇప్పుడు కలుసుకున్నారు. కలుసుకున్నారు కదా! చేయి ఎత్తండి. ఓహో. ఆ దృశ్యం బాబాకి చాలా మంచిగా అనిపిస్తుంది. వెనుక ఉన్నవారు కూడా చేయి ఎత్తుతున్నారు. ప్రతీ ఒక్కరి మనస్సు యొక్క ఆనందం ముఖంలో కనిపిస్తుంది.


Created by Universal Document Converter